AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.26/ఎస్.పి/తెలంగాణ | తేది: **11-09-2020**

## సంస్థ - ఆర్థిక క్రమశిక్షణ - మార్గదర్శక సూత్రములు

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు సాక్షాత్తు సకల దేవతాతీతులైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారిచే ఏర్పరచబడి, శ్రీవారి దిశా నిర్దేశంలో, శ్రీవారు నిర్ణయించిన ఆదేశాలను అనుసరిస్తూ నడుస్తున్న దివ్య సంస్థలు.

మానవ జీవిత లక్ష్య సాధనకు ఏర్పరచబడిన శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ప్రధానంగా ఆధ్యాత్మిక ప్రాతిపదికన వివిధ కార్యక్రమములు నిర్వహిస్తూ, సభ్యులు తమ్ము తాము ఆధ్యాత్మికంగా ఉద్ధరించుకొనుటకు, జీవితగమ్యమునందుకొనుటకు ఉద్దేశింపబడినవి. శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో క్రమశిక్షణ, భగవదాజ్ఞాపాలన, కాలానుగుణంగా శ్రీవారు అందించిన దివ్య సందేశముల ఆచరణ ప్రధానం. ఈ సందర్భంగా ఆర్థికపరమైన క్రమశిక్షణ చాలా ప్రధానమైనది అన్న విషయం గుర్తుంచుకోవాలి.

### ఆర్థిక వనరులకు సంబంధించి సంస్థ బాధ్యులు పాటించ వలసిన కొన్ని నియమములు:

1. జిల్లాలో నిర్వహించు అన్ని కార్యక్రమాలకు జిల్లా అధ్యక్షులు మరియు కార్య నిర్వాహక అధ్యక్షులు బాధ్యత వహించెదరు. అనగా కార్యక్రమ ప్రణాళిక, ఆర్థిక వనరులు, కార్యక్రమ అమలు మొదలగు అంశములకు సంబంధించి వీరు స్వయముగా పర్యవేక్షించెదరు.

2. సమితి స్థాయిలో ఈ బాధ్యత సమితి కన్వీనర్ నిర్వహించెదరు.

3. జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలకు ఒకవేళ రాష్ట్ర ట్రస్ట్ నుండి నిధులు సమకూరినచో, కార్యక్రమం పూర్తి కాగానే పూర్తి వివరములు రాష్ట్ర అధ్యక్షులకు, రాష్ట్ర ట్రస్ట్ కన్వీనర్ కు పంపవలెను.

.......2.p

4. ఏవైనా సేవా కార్యక్రమములకు జిల్లా బయటి నుండి ఆర్థిక వనరులు ఏర్పాటుకు రాష్ట్ర అధ్యక్షుల ముందస్తు అనుమతి తప్పనిసరి.

5. సంస్థ బాధ్యులు నిధుల్ని సేకరించడం,సమీకరించడం మరియు వాటిని నిర్వహించడం పూర్తిగా నిషిద్ధం.

6. సాధ్యమైనంత వరకు "సంస్థ / సమితిలోని సభ్యుల ఆర్థిక స్థోమతకు తగిన సేవా కార్యక్రమములను మాత్రమే రూపొందించుకోవాలి" అన్న స్వామివారి ఆదేశం పాటించాలి.

7. రాష్ట్ర కో ఆర్డినేటర్ లు వారి వారి విభాగ ప్రణాళికలు రాష్ట్ర అధ్యక్షులకు పంపిస్తూ, జిల్లా/కార్య నిర్వాహక అధ్యక్షులకు కూడా పంపవలెను. ముందు సూచించినట్టు కార్యక్రమ అమలు, ఆర్థిక వనరులు,నిర్వహణజిల్లా/కార్య నిర్వాహక అధ్యక్షులు సంబంధిత కోఆర్డినేటర్ తో సమన్వయం చేసుకుని కార్యక్రమమును అమలుచేయవలెను.

8. సంస్థలో బాధ్యులు / సభ్యులు ఎవ్వరూ ఆర్థిక వనరుల గురించి టెక్స్ట్ సందేశములు, ఆడియో వాయిస్ సందేశములు ఎట్టి పరిస్థితులలో పెట్టరాదు. క్రమశిక్షణ ఉల్లంఘన క్రిందికి వచ్చును. స్వామి మననుండి ఆశించేది భక్తి కన్నా క్రమశిక్షణే.

9. మన సంకల్పం పవిత్రముగా, నిస్వార్థముగా, సమాజ శ్రేయస్సే కాంక్షించేదిగా ఉన్నపుడు, నిధులు కనక వర్షములా కురుస్తాయన్న భగవాన్ ఉవాచ మనమెప్పుడు గుర్తుపెట్టుకోవలెను.

10. మనం చేసే ప్రతి కార్యక్రమం మన ఆధ్యాత్మిక సాధనను బలోపేతం చేసి, జీవిత లక్ష్యమైన స్వస్వరూప సందర్శన వైపు తీసుకు వెళ్ళాలి. సేవ కోసం పరితపించాలి, కానీ నిధుల కోసం కాకూడదు.అప్పడే సర్వశక్తిమయుడైన భగవంతుని మహిమా విభూతులను అనుభవించగలము. లేనియెడల ఈ సేవ ఒక యాంత్రికమైన ప్రక్రియలా గోచరించును.

.......3.p

11. సేవ చేయడానికి శక్తి ప్రధానము కాదు, సంకల్పం ప్రధానము. సంకల్పం గట్టిగా ఉంటే"నువ్వు ఒక్క అడుగు వేస్తే నేను వంద అడుగులు వేస్తాను" అన్న తన దివ్య అభయ వచనములను మన పాలిట నిజం చేసి చెయ్యి పట్టుకుని కార్యక్రమాన్ని నడిపించి దిగ్విజయం చేస్తారు మన స్వామి.

ప్రతి రాష్ట్ర కో ఆర్డినేటర్, జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు, సమితి కన్వీనర్లు పై విషయాలను తప్పక పాటించాలని మనవి చేస్తూ, స్వామికి నచ్చిన రీతిలో మన కార్యక్రమాలు నిర్వహించేలా శ్రీవారి అనంత ఆశీస్సులకై అభ్యర్థిస్తున్నాను.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్